క్లుప్తంగా

'గెస్ట్'కు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.లక్ష్మణ్ నాయక్ శుక్రవారం తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్‌లో పోస్టు ఖాళీగా ఉందని, అర్హులైన అభ్యర్థులకు పీజీ సబ్జెక్ట్‌లో బీసీలకు 50శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీల అభ్యర్థులకు పీజీలో 55శాతం మార్కులు ఉండాలని, నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత కలిగిన అభ్యర్థులకు మొదట ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈనెల 19వ తేదీ సాయంత్రం 4:30గంటల వరకు అభ్యర్థులు తమ దరఖాస్తులను మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందజేయాలన్నారు. ఈనెల 20న ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



కురవి: రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు రాజోలు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి మాలోత్ లోకేష్ ఎంపికైనట్లు హెచ్‌ఎం క్లెం వెంకట్‌రెడ్డి, పీడీ కాశీనాథ్‌లు శుక్రవారం తెలిపారు. ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, మోహన్, బీకు, సురేష్, రవికుమార్, రాజేశ్వరీ, వసంత విద్యార్థిని అభినందించారు.

అనారోగ్యంతో ఏఎస్సై మృతి



గార్ల: గార్ల పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నూరుద్దీన్ (58) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందాడు. ఏడాదికాలంగా ఇక్కడ ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన స్వగ్రామం ఖమ్మం జిల్లా కారేపల్లి. కాగా ఏఎస్సై మృతిపై గార్ల ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా, పోలీస్ సిబ్బంది విచారం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జితేందర్




మరిపెడ రూరల్: ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన అల్వాల జితేందర్‌ను తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం నియమించారు.

వీరన్న సన్నిధిలో బాలసుబ్రహ్మణ్యం సతీమణి పూజలు



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సతీమణి సావిత్రి సుబ్రహ్మణ్యం శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెతోపాటు కుటుంబసభ్యుల పేర్లపై గోత్రనామ అర్చనలు చేశారు. తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు.

వరలక్ష్మీ వ్రత పూజలు



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో శ్రావణమాసంలో భాగంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

వరదనీటిలో మునిగిన ఇల్లు



డోర్నకల్: స్థానిక రైల్వే జంక్షన్ పరిధిలోని ఆర్‌ఈ క్వార్టర్స్ సమీపంలో గురువారం రాత్రి దోమల లక్ష్మణ్‌కు చెందిన ఇంటిలోకి భారీగా వరదనీరు చేరడంతో ఇంట్లో వస్తువులు పూర్తిగా నీట మునిగాయి. తహసీల్దార్ ఇమ్మానియల్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్, కాంగ్రెస్ నాయకులు సమేర్‌చంద్‌జైన్, మాదా శ్రీనివాస్, నానియాదవ్ పరిశీలించారు.

పంద్రాగస్టు వేడుకలు

జిల్లా వ్యాపంగా శుక్రవారం 79వ స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్, జీపీ కార్యాలయాలు, పలు పార్టీల కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల ఎదుట అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- సాక్షి నెట్‌వర్క్

మహబూబాబాద్ రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు



మహబూబాబాద్: జెండా వందనం చేస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత, నాయకులు



మహబూబాబాద్ అర్బన్: జెండా వందనం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



మరిపెడ: జెండా వందనం చేస్తున్న డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్



మహబూబాబాద్ అర్బన్: జెండావందనం చేస్తున్న జెడ్పీ సీఈఓ పురుషోత్తం





తొర్రూరు: కోర్టులో జెండా వందనం చేస్తున్న జడ్జి ధీరజ్‌కుమార్



మహబూబాబాద్ రూరల్: జాతీయ జెండాకు వందనం చేస్తున్న జైలర్ శ్రీనివాసరావు



గూడూరు: రెవెన్యూ కార్యాలయంలో..



కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో..



నెల్లికుదురు: స్థానిక తహసీల్ కార్యాలయంలో..



కురవి తహసీల్దార్ కార్యాలయంలో..



కొత్తగూడ: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ రోజారాణి



గార్ల పోలీస్‌స్టేషన్‌లో..



కేసముద్రం: శ్రీవివేకవర్ధిని స్కూల్‌లో విద్యార్థుల విన్యాసం



డోర్నకల్ తహసీల్దార్ కార్యాలయంలో..



పెద్దవంగర: తహసీల్దార్ కార్యాలయంలో..



బయ్యారం: తహసీల్దార్ కార్యాలయంలో..



నర్సింహులపేట పీఎస్‌లో..



మహబూబాబాద్: టీఎన్జీఓఎస్ కార్యాలయంలో..



దంతాలపల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



చిన్నగూడూరు: ఎంపీడీఓ కార్యాలయంలో..

పదవీకాలం పొడిగింపు హర్షణీయం

తొర్రూరు: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం పొడిగించడం హర్షణీయమని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట పాలకవర్గ ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. చైర్మన్ హరిప్రసాద్ మాట్లాడుతూ.. ప్రాథమిక సహకార సంఘాల పదవీకాలం మరో ఆరునెలలు పొడిగించడంతో రైతులకు మేలు చేకూరుతుందన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వంటివి ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పాలకవర్గ ప్రతినిధులు

పీఏసీఎస్ డైరెక్టర్లు జనార్దన్‌రాజు, ఉపేందర్‌రెడ్డి, టీకునాయక్, బానోతు వెంకన్న, బాలునాయక్, పాపిరెడ్డి, రవి, ప్రమీల పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహక బహుమతుల ప్రదానం



మహబూబాబాద్ రూరల్: బహుమతులు అందజేస్తున్న నారాయణసింగ్

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని లక్ష్మతండా జీపీ పరిధిలోని బూరుకుంట తండాకు చెందిన లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ధరంసోత్ నారాయణసింగ్ తన తమ్ముడు లింగమూర్తి జ్ఞాపకార్థం విద్యార్థులకు శుక్రవారం నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పర్వతగిరి పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో అత్యున్నత మార్కులు సాధించిన భూక్య సంధ్యకు మొదటి బహుమతి రూ.1,016, భూక్యా వైశాలికి ద్వితీయ బహుమతి రూ.716, అజ్మీర్ నగేష్ కు తృతీయ బహుమతి రూ.516 నగదు పురస్కార బహుమతి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మందుల శ్రీరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గార్ల: గార్లలోని విశ్వశాంతి విద్యాలయంలో చదువుకొని డాక్టర్‌గా పనిచేస్తున్న శాగంటి రాకేష్ తాను చదువుకున్న పాఠశాలపై మమకారంతో ఈ ఏడాది మార్చిలో 10వ తరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకంతో పాటు షీల్డ్‌లు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, హెచ్‌ఎం రమేష్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

పేద బిడ్డల అభ్యున్నతికి కృషి చేయాలి

తొర్రూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద బిడ్డల అభ్యున్నతికి పాటుపడాలని యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు బత్తుల యాకయ్య అన్నారు. మండలంలోని వెలికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుక్రవారం ప్రోత్సాహకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పది ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన భూపతి అనిత, వనమాల సింధులకు బత్తుల యాకయ్య రూ.5వేలు, రూ.2,500 చొప్పున ప్రోత్సాహకాలు అందించారు. హెచ్‌ఎం పోగు శ్రీనుబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను



ప్రోత్సాహకాలు అందిస్తున్న యాకయ్య

ప్రోత్సహిస్తే విద్యలో మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవీ రామ్, అనంత్‌రెడ్డి, వసుంధర్, జ్యోతి, గీత, రుక్ముద్దీన్, కుమారస్వామి, స్థానికులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన ఓ మహిళకు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన పేరబోయిన సావిత్రి వరంగల్‌లో ఉంటున్న తన కూతురు దగ్గరికి వెళ్లింది. శుక్రవారం తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న క్రమంలో రాయపర్తి మండలం మైలారం గ్రామం వద్ద సావిత్రి ప్రయాణిస్తున్న బస్సును, అదే మార్గంలో ఖమ్మం నుంచి వరంగల్ వెళ్తున్న లారీ ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పది మందికి గాయాలు కాగా, అందులో చిన్నగూడూరు మండలానికి చెందిన మహిళకు కూడా గాయాలైనట్లు తెలిపారు. అక్కడి స్థానికులు చికిత్స నిమిత్తం దగ్గరిలోని ఆసుపత్రికి తరలించారు.

వరద ప్రాంతాల పరిశీలన

బయ్యారం: మండలంలోని వరద ప్రాంతాలను ఆర్డీఓ కృష్ణవేణి శుక్రవారం పరిశీలించారు. బయ్యారం పెద్దచెరువు అలుగులతో పాటు అలిగేరు, జిన్నెలవర్రెను ఆర్డీఓ సందర్శించి, వరద నీటిలోకి ఎవరూ దిగొద్దన్నారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ విజయలక్ష్మి ఉన్నారు.

బీజేపీ ప్రభుత్వంపై పోరాటం తప్పదు

నెహ్రూసెంటర్: దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక మోదీ ప్రభుత్వంపై మరో స్వాతంత్య్ర పోరాటం తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పార్టీ జిల్లా కార్యాలయం వద్ద శుక్రవారం జాతీయ జండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పాడిన దేశంలో ఫలాలను ప్రజలకు అందించడంలో పాలకులు విఫలమయ్యారని మండిపడ్డారు. దేశంలో అధికారం చేపట్టిన మోదీ ప్రభుత్వం ప్రజలను విభజించు పాలించు నినాదంతో పని చేస్తుందని ఆరోపించారు. దేశ ప్రజలకు ప్రదాని మోదీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకుకలు అజయ్‌సారథిరెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మీ, అశోక్, శ్రావణ్, ప్రవీణ్, జ్ఞానేశ్వర్, రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.

మోదీ తొత్తుగా ఎన్నికల కమిషన్

గూడూరు: దేశంలో ఎన్నికల కమిషన్ మోదీ తొత్తుగా పనిచేస్తుందని, అందుకే బీజేపీ ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. దేశంలో మూడోసారి మోదీ పాలన అధికారంలోకి రావడానికి ఎన్నికల కమిషన్ ప్రధాన కారణమన్నారు. సీపీఐ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20,21,22 తేదీలలో మేడ్చల్‌లో జరుగుతాయని, జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సంక్షిప్త సమాచారం

సభను విజయవంతం చేయాలి

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలో నేడు జరగనున్న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ అవిష్కరణ, సభను విజయవంతం చేయాలని గీత పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్, కోశాధికారి నక్క నాగార్జున పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సభ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రమేష్, సందీప్, శ్రీనాథ్, ప్రవీణ ఉపేందర్ పాల్గొన్నారు.

పాఠశాలకు చేయూత

మరిపెడ రూరల్: మండలంలోని రాంపురం ప్రాథమిక పాఠశాలకు అదే పాఠశాల హెచ్‌ఎం గుర్రం వెంకన్న రూ.9వేలతో సౌండ్ సిస్టంను శుక్రవారం బహూకరించాడు. రాంపురం హైస్కూల్ హెచ్‌ఎం శశిధర్ చేతుల మీదుగా పాఠశాలకు అందజేశాడు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకం గణేష్, శ్రీధర్, కిన్నెర శ్రీనివాస్ పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలు సిద్ధం చేశాం..

మరిపెడ రూరల్: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి ఉంచామని తహసీల్దార్ కృష్ణవేణి తెలిపారు. శుక్రవారం మండలంలోని పురుషోత్తమాయగూడెం శివారు బ్రిడ్జి వద్ద ఆకేరు వాగు నీటి ప్రవాహం, ఎడ్జెర్ల చెరువు నీటిని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శరత్‌చంద్ర, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల అందజేత

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలోని జెడ్పీహైస్కూల్ విద్యార్థులకు మహబూబాబాద్ కెనరా బ్రాంచ్ సహకారంతో విద్యాజ్యోతి కార్యక్రమంలో భాగంగా బ్యాంకు మేనేజర్ బి.రాజేష్ శుక్రవారం స్కాలర్‌షిప్‌లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇస్లావత్ లచ్చిరాం నాయక్, వీరన్న, సత్యనారాయణ, విద్యాసాగర్, రాజ్యలక్ష్మీ, ముంతాజ్‌బేగం పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేశామని రూరల్ రెండో ఎస్సై రవికిరణ్ శుక్రవారం తెలిపారు. భూక్య వెంకన్న, ఎడ్ల వెంకన్న, ఎడ్ల శ్రీనివాస్ పట్టుబడగా అజ్మీర బాలకృష్ణ, గండి సుధీర్ పరారీలో ఉన్నారన్నారు. వారి వద్ద నుంచి రూ.520 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

చేపలవేటకు వెళ్లొద్దు..

బయ్యారం: ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్దకు చేపలవేటకు వెళ్లొద్దని తహసీల్దార్ నాగరాజు పలువురికి కౌన్సెలింగ్ ఇచ్చారు. శుక్రవారం బయ్యారం పెద్దచెరువు అలుగుల ప్రాంతంను తహసీల్దార్ పరిశీలనకు వెళ్లిన సమయంలో అలిగేటి ప్రాంతంలో కొందరు గాలాలతో చేపల వేటకు వెళ్తున్నారు. వారిని నిలిపివేసి చేపలవేటకు వెళ్లొద్దని తహసీల్దార్ సూచించారు.

నల్లబెల్లం పట్టివేత

డోర్నకల్: స్థానిక రాజుతండా వద్ద అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లాన్ని శుక్రవారం డోర్నకల్ పోలీసులు పట్టుకున్నారు. డోర్నకల్ ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై గడ్డం ఉమ ఆధ్వర్యంలో రాజుతండా వద్ద వాహన తనిఖీ నిర్వహిస్తుండగా టాటా ఎస్ వాహనంలో 5క్వింటాళ్ల నల్లబెల్లం, క్వింటా పటికను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఖమ్మంకు చెందిన యాకూబ్ పాషా, సైదులు, ఉపేందర్‌రావు ఖమ్మం నుంచి డోర్నకల్ మీదుగా మన్నెగూడెంకు నల్లబెల్లాన్ని తరలిస్తున్నట్లు గుర్తించి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

కేసముద్రం: కడుపునొప్పి భరించలేక ఇటీవల గడ్డిమందు తాగిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన మండలంలోని ఇంటికన్నె గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై మురళీధర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చీపురి భిక్షపతి(33) గ్రామపంచాయతీలో వాటర్‌మన్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన అతడు ఈనెల 9న రాఖీ పండుగ రోజున తాగిన మైకంలో గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈమేరకు మానుకోట జనరల్ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు మృతుడి అక్క బెజ్జం రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

కాటన్ సంచుల పంపిణీ



నెల్లికుదురు: మండలంలోని నర్సింహులగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్, హిందీ, డిక్షనరీలు, నీతికథల, గ్రంథాలయ పుస్తకాలతోపాటు కాటన్ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రకృతి సంరక్షణ సేవా సమితి అధ్యక్షుడు బండారి ఉప్పలయ్య, సంస్థ కార్యదర్శి చలమల్ల వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం పద్మావతి పాల్గొన్నారు.

రైలు ఢీకొని మధ్యప్రదేశ్ వాసి మృతి

కేసముద్రం: ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మధ్యప్రదేశ్ వాసి మృతి చెందిన సంఘటన కేసముద్రం మండలం ఇంటికన్నె రైల్వేస్టేషన్‌లో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ పి.రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అనుప్పూర్ జిల్లా బోడ గ్రామానికి చెందిన కాన్షియా యాదవ్(30) భార్య, పిల్లలతో కలిసి, ఇంటికన్నె రైల్వేస్టేషన్ పరిధిలో జరుగుతున్న రైల్వే థర్డ్‌లైన్ పనులు చేసేందుకు ఇక్కడికి వచ్చారు. ఈమేరకు ట్రాక్ సమీపంలో ఆ దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున 1.30గంటల ప్రాంతంలో అతడు 415/32-416/6 కిలోమీటర్ వద్ద ట్రాక్ దాటుతుండగా, ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. దీంతో శరీరం ముక్కలై మృతి చెందాడు. రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. శవపరీక్ష అనంతరం మృతదేహన్ని భార్య మంగ్లీకి అప్పగించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.

గొర్రెల మందను ఢీకొన్న లారీ

8 జీవాల మృత్యువాత

కురవి: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో 365 జాతీయ రహదారిపై గొర్రెల మందను లారీ ఢీకొనడంతో ఎనిమిది గొర్రెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. కురవికి చెందిన గడ్డం రాములు అనే వ్యక్తి గొర్రెలను మేతమేపుకుని అయ్యగారిపల్లి వైపు నుంచి జాతీయ రహదారిపై నుంచి కురవిలోని ఇంటికి వస్తున్నాడు. ఈక్రమంలో నర్సంపేట నుంచి కాకినాడ వెళ్తున్న మొక్కజొన్నల లోడు లారీ గొర్రెల మందను ఢీకొంది. ఈ ఘటనలో 8గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెలను ఢీకొని వెళ్తున్న లారీని అక్కడ ఉన్న జనం పట్టుకున్నారు. పట్టుకున్న లారీని పోలీస్‌స్టేషన్ వద్ద ఉంచారు. ఈ విషయమై ఎస్సై గంధ్రాతి సతీష్‌ను వివరణ కోరగా గొర్రెల మందను ఢీకొన్న లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. చనిపోయిన గొర్రెలను యజమాని టాటాఏస్ వాహనంలో ఇంటికి తీసుకెళ్లగా, లారీ డ్రైవర్‌తో పరిహారం కోసం మాట్లాడుకుంటున్నట్లు సమాచారం.